## నేడు జిల్లాలో మంత్రుల పర్యటన

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈనెల 10న రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పదా మ్రరావు గౌడ్‌లు పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులో రూ.6 కోట్లతో నిర్మించిన గౌడ సంఘం ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించడానికి సిద్దం చేశారు. రాష్ట్రానికే అదర్శంగా సిద్దిపేట గౌడ ఫంక్షన్ హాల్ నిలువనుంది. గౌడ ఫంక్షన్ హాల్‌ను మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పదా మ్రరావుగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడానికి సిద్దం చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని చింతలచెరువలో 52 వేల చేప పిల్లలను మంత్రులు చేతుల మీదుగా వదలనున్నారు. అనంతరం పత్తి మార్కెట్ యార్డులో నిర్వహించనున్న సమావేశంలో 7, 200 మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తారు. జిల్లాలో 329 సొసైటీలకు గానూ 24 వేల మంది సభ్యులు ఉన్నారు. అనంతరం మంత్రి హరీష్‌రావు పట్టణంలో పలు అభివృద్ధి కార్య క్రమాలతో పాటు సమావేశాలల్లో పాల్గొంటారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## జాతీయ లోక్ అదాలత్‌లో 1453 కేసులు పరిష్కారం

### సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ

**జహీరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1543 కేసుల పరిష్కారం అయినట్లు సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్బంగా సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ మాట్లాడుతూ సీనియర్ కోర్టు విభాగంలో 1 సివిల్, 58 బ్యాంకు పిఎల్సీ కేసులు పరిష్కారం అయినట్లు పేర్కొన్నారు. సివిల్ కేసుల్లో 1కోటి 56 లక్షల, 15వేల రూపాయలకు ఒప్పందం కుదిరిందన్నారు. బ్యాంక్ పిఎల్సిల నుంచి 87లక్షల 56వేల 226 రూపాయలు వసూలు అయినట్లు వివరించారు. జూనియర్ కోర్టు విభాగంలో సివిల్ కేసులు 3, క్రిమినల్ కేసులు 75, అడ్మిషన్ కేసులు 1299, 17 ఎక్సైజ్ కేసులు పరిష్కారం కాగా 72వేల 4వందల రూపాయలు వసూలు అయ్యాయన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న పులిమామిడి రాజు

## బిఆర్ఎస్‌కు పులిమామిడి రాజు రాజీనామా

### బిజెపిలో చేరే అవకాశాలు అధికం

**సదాశివపేట/సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఎదుగు దలకు గత 3 సంవత్సరాలుగా చేసిన సేవలు బూడిదలో పన్నీరుగా మారిపోయాయని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో పులిమామిడి రాజు మాట్లాడుతూ బిసి, సబ్బండ వర్గాల, ముదిరాజ్‌ల అభ్యున్నతికి పాటుపడేందుకు చేసిన కృషి సఫలీకృతం కాలేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 62 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే అభ్య ర్థిని బిఆర్ఎస్ ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బిసి వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకు తన మద్ద తు ఉంటుందని, త్వరలోనే తన కార్యచరణను ప్రకటిస్తానన్నా రు. భారతీయ జనతా పార్టీలో చేరే అవకాశాలు పుష్కలంగా కానవస్తు న్నట్లు ప్రచారం సాగుతోంది. కార్యక్రమంలో బిఆర్ఎస్ సంగారెడ్డి మండల నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ నాయ కులు పిట్టల రమేష్, అనంతసాగర్ ఎంపిటిసి సభ్యులు ప్రభాకర్, మల్కాపూర్ రమేష్ ముదిరాజ్, నియోజకవర్గంలోని నాలుగు మం డలాల కన్వీనర్లు అశోక్, జంగన్న, యాదగిరి, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలి

### టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం



విలేకరులతో మాట్లాడుతున్న దరిపల్లి చంద్రం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 5089 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదని టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎంతో మంది టెట్ అర్హత సాధించి నిరుద్యోగంతో బాధపడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం మొక్కుబడిగా భర్తీ చేస్తుండడంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో సరిపడ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పూర్తి స్థాయిలో టీచరు పోస్టులను భర్తీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను గాలికి వదిలేసి కార్పొరేట్ విద్యా సంస్థల కొమ్ముకాస్తుందన్నారు. డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన ఎన్ఎస్‌యుఐతో కలిసి అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు బడేకోల్ రాకేష్ యాదవ్, నాయకులు ఎం.రాకేష్, పవన్, సంతోష్ పాల్గొన్నారు.

## ఏపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ దారుణం

### -హుస్నాబాద్ టిడిపి నాయకులు బత్తుల శ్రీనివాస్

**హుస్నాబాద్,సెప్టెంబరు9,ప్రభాతవార్త**

స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ స్కాంకేసులో ఆంధ్రప్రదేశ్ సిఐడి పోలీసులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా నంద్యాలలో అరెస్ట్ చేసి విజయవాడకు తరలించడం దారుణమని హుస్నాబాద్ టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బత్తుల శ్రీనివాస్ మండిపడ్డారు.చంద్రబాబు అరెస్ట్ అనంతరం విలేఖరులకు శ్రీనివాస్ ఇచ్చిన ప్రకటనలో 40కేసుల్లో దోషిగా ఉన్న ముఖ్యమంత్రి జగన్ తాను నీతిమందుడిలా మచ్చలేని చంద్రబాబును ఇరికించి జైలులో పెట్టి ఆనందించాలని చూస్తున్నారని ఇలా చేయడం మరీ దారుణమని మండిపడ్డారు.ఈ వ్యవహారం నుండి కడిగిన ముత్యంలా బాబు బయటకు వచ్చి జగన్‌కు తగిన రీతిన బుద్ది చెబుతారని బత్తుల శ్రీనివాస్ తెలిపారు.

## బోనాలతో ఎస్ఎస్ఎ ఉద్యోగుల వినూత్న నిరసన

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు నిరవధిక నిరసన దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు జిన్నారం మండల సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు దీక్ష శిభిరంలో వినూత్నంగా బోనాలతో తమ నిరసన వ్యక్తం చేశారు. పోతరాజుల విన్యాసాలు, బోనాలతో తమ డిమాండ్లను ప్రభుత్వ వెంటనే నెరవేర్చాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు శైలజ, అనిత, రజిత, మంజుల, పద్మ, భాస్కర్, వేణు, మురళి, శ్రీను, భీమ్, కృష్ణ పాల్గొన్నారు.



బోనాలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# గర్భిణుల కోసం ఆరోగ్యలక్ష్మీ పథకం



కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీల కోసం న్యూట్రిషన్ కిట్, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అరోగ్య లక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని మున్సిపల్ చైర్మన్ ఎం.సి.రాజమౌళి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పించే మాతా శిశువుల మరణాల రేటు తగ్గించడం జరుగుతుందన్నారు. నగరాలకు దీటుగా గజ్వేల్ పట్టణంలో వంద పడకల మాత శిశు రక్షణ అసుపత్రిని సిఎం కెసిఆర్ చేతుల్లో మీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. అసుపత్రిలో చిన్న పిల్లలకు ఎలాంటి రోగాలనైనా చికిత్సలు చేసి వైద్య సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. మాతా శిశువుల సంరక్షణకు సిఎం కెసిఆర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నామన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ జాకియోద్దీన్, కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, బబ్బూరి రజితగౌడ్, ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మీ మ్రదుర్గా ప్రసాద్, కో-అప్షన్ సభ్యులు ఇసా మ్రయిల్, బిఆర్ఎస్ నాయ కులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో ..**

గజ్వేల్-ప్రెజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాయలంలో శనివారం కవి కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ఎం.సి.రాజమౌళి ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**గజ్వేల్‌లో..**

**గజ్వేల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):** ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజ మౌళి మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలం గాణ ఉద్యమానికి ఊపిరి పోశారని, ఉద్యమ సమయంలో వారి కవితలు ప్రజల్లోకి వెళ్ళాయని తద్వారా తెలంగాణ ఉద్య మం మరింత బలోపేతం అయ్యిందని అన్నారు. కాళోజి నారాయణరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్లు ఉప్పల మెట్ట య్య, బబ్బూరి రజితగౌడ్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పంబాల అర్చన శివకుమార్, బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న శ్రీకాంత్‌రెడ్డి

## బిజెపి టికెట్ కోసం నాయకుల దరఖాస్తులు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలో పోటీ చేయడానికి బిజెపి అశావహులు టికెట్ కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థుల నుంచి పార్టీ అధిష్టానం దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో సిద్దిపేట నుంచి అశావహులు టికెట్ కోసం భారీగా దరఖా స్తులు చేసుకుంటున్నారు. హైదారాబాద్‌లోని పార్టీ కార్యాలయానికి తమ తమ అనుచరులతో కలిసి వెళ్లి టికెట్ కోసం దరఖా స్తులు చేసుకుంటున్నారు. శనివారం సిద్దిపేట నియోజకవర్గం నుంచి అ పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి పార్టీ అనుచరులతో తరలివెళ్లి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాగే మరో సీనియర్ బీజేపీ నాయకులు సొప్పదండి విద్యా సాగర్ సైతం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 10న దరఖాస్తులకు చివరి గడువు ఉండడంతో మరికొంత మంది టికెట్ కోసం దరఖాస్తు చేసుకోనున్నారు.



టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న విద్యాసాగర్

# అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

### ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సూచన



సర్వసభ్య సమావేశం ప్రజాప్రతినిధులు అధికారులు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలి జిన్నారం మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ అధ్యక్షతన సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు మాట్లాడుతూ తమ గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించుకున్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీర తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ పాలనలో నియోజవర్గాన్ని, మండలాలను, గ్రామాలను ప్రజల మౌలిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ది మార్గంలో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు తన సొంత నిధులను సైతం కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఎంపీడీవో రాములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అవార్డు గ్రహీత దత్తాత్రేయ కులకర్ణి

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దత్తాత్రేయ కులకర్ణిని శనివారం నాడు ఎన్‌డీవై కాలనీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో ఎదుర్కొంటూ అందరి చేత మన్ననలు పొందిన ఉపాధ్యాయుడు దత్తాత్రేయ అన్నారు. ఉపాధ్యాయునిగా మాత్రమే కాకుండా జిల్లాలో సందర్బాలలో నిర్వహించిన అనేక ఉద్యమాలు ఆయన చురుకుగా పాల్గొని మిగతాగా అందరికి సుపరిచితం అన్నారు. అలాంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షులు మాణిక్యం, సభ్యులు నర్సింగరావు, మురళి, గావని వెంకటేష్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్, మల్లేష్, భూపతిగౌడ్, నవీన్‌గౌడ్, రమేష్, బేతయ్య, వినయ్, రమేష్‌గౌడ్, నరేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు తెలంగాణ సర్కార్ పెద్దపీట

### మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి

**దబ్బాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** కుల వృత్తులకు తెలంగాణ సర్కార్ పెద్దపీట వేస్తూందని, దేశంలో మొట్టమెదటగా బిసి బంధు అందిస్తుంది తెలంగాణ సర్కార్ అని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలో బాలజీ ఫంక్షన్ హాల్‌లో బిసి బంధు లబ్దిదారులకు రూ. లక్ష చోప్పున దుబ్బాకకు 103, దౌల్తాబాద్‌కి 40, మిర్‌దొడ్డికి 36, రాయపోల్‌కి 33, తోగుటాకి 32 కాగా మొత్తం 287 యూనిట్లును అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా జడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ బిసిల్లో కూడా పేదవారు ఉన్నారని వారికి బిసి బంధు పథకం ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కుల వృత్తులు మెరుగైన తరుణంలో వెళ్ళాలనే లక్ష్యంతో బిసి బంధు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కుల వృత్తుల ప్రోత్సహంతో పాటుగా విద్యార్థులు బాగా చదువాలనే లక్ష్యంతో విద్యాశాఖ అభివృద్ధి చేస్తున్న ఘనత తెలంగాణ సర్కార్ అన్నారు. ఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కుల వృత్తులను నమ్ముకుని బ్రతికే వారికి ఏ రాష్ట్రం పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే సిఎం కేసిఆర్ పాలనలో ప్రతి కులానికి ఆర్థిక చేయుత లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తులను ప్రోత్సహించుటకై సిఎం కేసిఆర్ బిసి బంధు పథకం ప్రవేశపెట్టాడం జరిగిందన్నారు. తెలంగాణ తెచ్చుకుందే అన్ని కులవృత్తులను కాపాడుకునేందుకనేది సిఎం కేసిఆర్ లక్ష్యం అన్నారు. బిసి బంధు ఎన్నికల ముందు ఒకరిద్దరికిచ్చి మరిచే పథకం కాదని ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. ఓట్ల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం లేదని ప్రజల క్షేమం కోసం, ప్రజల అభివృద్ది కోసం మాత్రమేనన్నారు. దుబ్బాకలో గెలిచిన ఎమ్మెల్యే చాలా వాగ్దానాలు చేశారు కాని ఇప్పటి వరకు ఏ ఒక్క పనిని అమలు చేయలేదని విమర్శించారు. పూటకో మాట మట్లాడేవారం కాదని ఎన్నికల కోసమో లేద పదవుల కోసమో కాదు ప్రజల కోసమే మేము పని చేస్తున్నామన్నారు. బిసి బంధుని అడ్డుకునేందుకు ఎమ్మెల్యే రఘునంధన్ రావు కుట్ర పన్నుతున్నారన్నారు. అధికారులు పిలిచిన బిసి బంధుకు కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బిసి బంధు పథకం ఏ ఒక్కరికో కాదు ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో త్వరలోనే దళిత బంధు పథకం పంపిణీ చేస్తామన్నారు. బిసి బంధు లబ్ధిదారులు పథకాని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ది చెందాలన్నారు. ముచ్చటగా మూడవ సారి కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ రామేష్, ఎస్‌సి కార్పోరేషన్ ఈడీ శ్రీరాంరెడ్డి, కమిషనర్ గనేష్ రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు ఎల్లా రెడ్డి, జడ్సిటిసిలు, ఎంపిపి లు, మార్కెట్ కమిటి ఛైర్మన్‌లు, పిఏసిఎస్ ఛైర్మన్‌లు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి

## రాజీమార్గమే రాజ్యమార్గం

### లోక్ అదాలత్‌లో 12వేల కేసుల పరిష్కారం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 11వేల 727 కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా న్యాయాధికారి జి సుదర్శన్ తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా న్యాయాదికారి సుదర్శన్ మాట్లా డుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో 7 బెంచీలు, మరో నాలుగు బెంచీలు జహీరాబాద్, నారాయణఖేడ్, జోగిపేట కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్‌ను నిర్వహించి నట్లు పేర్కొన్నారు. 10154 క్రిమినల్ కౌండౌండింగ్ కేసులు, 41 మోటారు వాహన ప్రమాద నష్టపరిహారం కేసులు 23 సవిల్ తగాదాలు, 108 బ్యాంక్ రికవరీ కేసులు, 7 ప్రిలిటిగేషన్ కేసులు, 11 విద్యుత్ చౌర్యం, 1383 ప్రిలిటిగేషన్ ఎపిటిఎస్ కేసులు పరిష్కారం అయినట్లు పేర్కొన్నారు. ఆయా కేసులలో మోటారు వాహన ప్రమాద నష్టపరిహారం 4,28,60,000 రూపాయలు, బ్యాంక్ రికవరీ నష్ట పరిహారం 1,34,15,590 రూపాయలు, జరిమానగా 10,14,500 రూపాయలు వసూల అయినట్లు పేర్కొన్నారు.ఈ సందర్బంగా జిల్లా న్యాయధికారి సుదర్శన్ మాట్లాడుతూ రాజీ మార్గలో కేసులను పరిష్కరించుకోవడంతో కక్షిదారులకు సమయం, డబ్బులు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి యం లావణ్య, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ పి క్రిష్ణార్జున్, సీనియర్ సివిల్ జడ్జీ యం రాధాక్రిష్ణ చౌహాన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి హన్మంత్‌రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ లక్ష్మణ చారి, న్యాయమూర్తులు, న్యాయవాదులు షాలినీ, అనిత, తేజశ్రీ, విష్ణువర్దన్‌రెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బలవంతంగా విషయం తాగించారు

### ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న రాజశేఖర్

**పాపన్నపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి బలవంతంగా పురుగుల మందును తాగించిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్‌పేటలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం... గ్రామానికి చెందిన వడ్ల రాజశేఖర్ వడ్రంగి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తు న్నాడన్నారు. శుక్రవారం సాయంత్రం సున్నం బస్తా తీసుకువచ్చేందుకు తన ద్విచక్ర వహనంపై రాజశేఖర్ కొత్తపల్లికి వెళుతున్న క్రమంలో కొత్తపల్లి వంతెనె సమీపంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వాహనాన్ని అడ్డగించి బలవంతంగా రాజశేఖర్‌తో పురుగుల మందును తాగించారన్నారు. బాధితుడు గుర్తు తెలియని వ్యక్తుల చెర నుంచి తప్పించుకుని ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యుల సహకారతో మెదక్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి చేరుకుని ప్రథమ చికిత్స అందుకుని మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నాడన్నారు. రాజశేఖర్ తండ్రి సిద్దిరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్,సెప్టెంబరు9,ప్రభాతవార్త:** ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.శనివారం రోజున పట్టణంలోని రెండవ వార్డులో వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవిరవిందర్ ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు వాతావరణంలో వచ్చిన మార్పు వల్ల దగ్గు,జలుబు,డెంగ్యూ లాంటి వ్యాదులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కావున ప్రజలు ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డితో పాటు వైద్య సిబ్బంది,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాల మిత్ర పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

### పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీశైలంయాదవ్

**నర్సాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలో ని ఇబ్రాహీంబాద్ గ్రామంలోగల గోపాలమిత్ర కేంద్రంలో పనిచేయుటకు గోపాల మిత్ర పోస్టుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా డైరక్టర్ మాచునూరి శ్రీశైలంయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గోపాల మిత్ర సంఘం అధ్యక్షులు సత్యనా రాయణతో కలిసి శ్రీశైలం యాదవ్‌లు మాట్లాడుతూ నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రాహీంబాద్ గ్రామంలోగల గోపాలమిత్ర కేంద్రంలో గోపాల మిత్ర పోస్టు ఖాళీగా ఉందన్నారు.ఈ గోపాలమిత్ర పోస్టుకు ఇబ్రాహీం బాద్ గోపాలమిత్ర కేంద్రం క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో నివాసుడై ఉండాలన్నారు.గోపాలమిత్ర పోస్టుకు స్థానికుడై పదవతరగతి ఉత్తీర్ణత కలిగిఉండాలన్నారు.18 సంవత్సరాల నుండి 35 సంవత్స రాల వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఈ మేరకు దరఖాస్తు లు చేసుకోదలి చిన అభ్యర్థులు దరఖాస్తు ఫారంతో పాటు స్థానిక ధృవపత్రాలు, ఆదార్‌కార్డు, అన్ని ధృవపత్రాలు జిరాక్స్ ప్రతులు ఈనెల 15 వతేదీ చివరి తేదీ అయినందున అభ్యర్థులు మెదక్‌లోని పశు గణా భివృద్ధి సంఘం నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్యూలు నిర్వహించి సెలక్షన్ చేస్తారని తెలిపారు. ఈమేరకు గోపాలమిత్రగా సెలక్ట్ అయిన వారికి నెలకు రూ.11000 వేల జీతం వరకు ఉంటుందని అన్నారు. ఈ మేరకు ఇబ్రాహీంబాద్ గ్రామ గోపాల మిత్ర కేంద్రం పరిధిలోని గ్రామాల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని శ్రీశైలంయాదవ్ సూచించారు.



ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీశైలంయాదవ్,సత్యనారాయణ తదితరులు



బిజెపి కార్యాలయంలో దరఖాస్తు అందజేస్తున్న నందన్‌గౌడ్

## బిజెపి అభ్యర్థిగా నందన్‌గౌడ్ దరఖాస్తు

**గజ్వేల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ పూదరి నందన్‌గౌడ్ శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా నందన్‌గౌడ్ మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వాసులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే గజ్వేల్ నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో ఘనంగా పూజలు



జలహనుమాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 9.ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో నిజ శ్రావణమాసం ఆఖరి శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. ఏడు సత్యనారా యణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తుల చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలతో పాటు ఏడు సత్యనారాయణ వ్రతాలను నిర్వహించడం జరిగింది..అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు భక్తుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు,ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసేందుకు బయిలు దేరిన బిజెపి నాయకులు



ఎమ్మెల్యే అభ్యర్థులుగా దరఖాస్తు చేసేందుకు బయిలు దేరిన బిజెపి నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా దరఖాస్తు చేసేందుకు బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి,నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్,రఘువీర్‌రామ్‌రెడ్డి లు హైద్రాబాద్‌కు బయిలు దేరి వెళ్ళడం జరిగింది. ఈమేరకు శనివారం నర్సాపూర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈసందర్బంగా బిజెపి నాయకుల, కార్యకర్తలు అందరు కలిసి ర్యాలీగా వెళుతూనర్సాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా దరకాస్తు చేసుకోవడానికి బయిలు దేరి వెళ్ళారు. ఈమేరకు హైద్రాబాద్‌లోగల నాంపల్లిలోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో వారు దరఖాస్తులు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పాతదొమ్మాట, గుర్జకుంట దేవాలయాల్లో చోరీ



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

**చేర్యాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**
మండలంలోని పాతదొమ్మాట, గుర్జకుంట గ్రామాల్లోని దేవాలయాల్లో చోరి జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాత దొమ్మాట గ్రామంలోని రామాలయంలో అమ్మవారి బంగారి పుస్తెలు రెండు జతలు, వెండి మట్టెలు, గల్లపెట్టె అలాగే గురుజకుంట గ్రామ శివారులో ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి బంగారం ఒక జత పుస్తెలు, మట్టెలు, వెండి కిరీటం, గల్లపెట్టె శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దొంగలించినట్లు ఆయా దేవాలయాల్లో పని చేస్తున్న పూజారులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దీంతో పోలీసులు ఆయా దేవాలయాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు వారు తెలిపారు.

## కుర్తివాడలో సిసి కెమెరాల ఏర్పాటు

-కెమెరాలను ప్రారంబించిన సిఐ

**పాపన్నపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** దాత సహకారంతో మండలంలోని కుర్తివాడలో శనివారం సిసి కెమెరాలను ప్రారంభించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 8 సిసి కెమెరాలను మెదక్ గ్రామీణ సిఐ రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల అడ్డుకట్టకు సిసి కెమెరాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న సిఐ రాజశేఖర్

# రాజీ కుదుర్చుకోవడమే రాజ మార్గం : అనిత



లోక్‌అదాలత్ కార్యక్రమంలో కేసులను పరిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి కె.అనిత తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** చిన్నచిన్న కేసులతో కోర్టుల చుట్టు తిరుగుతూ ఇబ్బందులు పడటం కన్నా రాజీ కుదుర్చుకోవడమే రాజ మార్గమని జూనియర్ సివిల్ జడ్జి ,మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ కె.అనిత పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ అధ్వర్యంలో మెగా లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంబించిన జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి కె.అనిత కక్షిదారుల నుద్దేశించి మాట్లాడుతూ క్షణికావేశంలో తగాదాలు పడి కేసులు నమోదు చేసుకొని కోర్టుల చుట్టు తిరుగుతూ తమ విలువైన కాలాన్ని వృధా చేసుకొని బాధ పడుతున్నారని అన్నారు. ఈ మేరకు కక్షిదారులు ఆలోచించి ఇరువర్గాల వారు కలిసి మెలిపి ప్రేమానురాగాలతో ఉండటం కోసం పరిష్కరించదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవాలన్నారు.

రాజీ చేయదగ్గ కేసు లలో రాజీ చేసుకోవడమే రాజమార్గమని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఎపిపి రాఘవేంద్ర, ఎపిజి సత్యనారాయణ, తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, సీనియర్ న్యా యవాది ఎండి జాఫర్ అలీ, సిఐ షేక్ లాల్ మదార్, ఎస్ఐలు శివకుమార్, శివప్రసాద్‌రెడ్డి, నర్సాపూర్ లోక్ అదాలత్ బెంచ్ నెంబర్ మధుశ్రీ,మండల్ లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి,సీనియర్ న్యాయవాది జి.శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదులు రాజునాయక్, జరుపుల రాజునాయక్, కోర్టు సూపరిండెంట్ జంగా శ్రీనివాస్, బ్యాంక్ మేనేజర్స్, కోర్టు సిబ్బంది,లీగల్‌ర్వీస్ సిబ్బంది, కోర్టు కానిస్టేబు ల్స్,కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న సఖకేంద్రం నిర్వాహకులు

## హుస్నాబాద్ నుండి క్షేమంగా మహారాష్ట్రకు తరలించిన గుర్తు తెలియని మహిళ

-హుస్నాబాద్‌లో తిరుగుతూ సిద్దిపేట సఖి కేంద్రానికి తరలింపు

-మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా దాలద్వాడ మహిళగా గుర్తింపు

**హుస్నాబాద్,సెప్టెంబరు9,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణ బస్టాండ్‌లో మూడు రోజులుగా తిరుగుతున్న గుర్తుతెలియని మహిళను వారి కుటుంబం ఇచ్చిన సమాచారంతో చేరుకుని మహారాష్ట్రకు తీసుకువెళ్ళిన సంఘటన జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.గత మూడురోజులుగా మానసికస్థిమితం లేక మహారాష్ట్రకు చెందిన నాసిక్ జిల్లా దాలద్వాడ గ్రామంలోని రోహిత్‌దాస్‌నగర్‌కు చెందిన ఒక మహిళ హుస్నాబాద్ పట్టణంలోని బస్టాండ్‌లో తిరుగుతుండగా సతీష్ అనే వ్యక్తి 181కాల్‌చేసి సమాచారం అందించగా ఈ మహిళను హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తమ రక్షణలో పోలీసులు ఉంచగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రం తమ సిబ్బందితో హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సిద్దిపేట సఖి కేంద్రానికి తీసుకుని వెళ్ళారు.సఖి కేంద్రంలో ఆ గుర్తుతెలియని మహళకు తాత్కాలిక వసతితో పాటు వైద్యసహాయం కూడా అందించి తమ రక్షణలో ఉంచుకుని ఆమె వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆ గుర్తుతెలియని మహళ తనది మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా దాలద్వాడ గ్రామంలోని రోహిత్‌దాస్‌నగర్‌గా చెప్పడంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారి కుటుంబానికి చెందిన బాధితురాలి అన్నయ్య వదినలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సంతోషించారు.తాము తనని క్షేమంగా తమతో పాటు తీసుకువెళతామని సఖి కేంద్రంలోని సిబ్బందికి హామీ ఇవ్వడంతో వారితో గుర్తు తెలియని మహిళలను పంపించారు.గత నెల క్రితమే తాము మహిళ మిసి ్సంగ్ కేసును నమోదు చేశామని వారు వివరించారు.

## చేర్యాలలో లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం



షూటింగ్‌లో పాల్గొన్న యువత, పోలీస్ సిబ్బంది

**చేర్యాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** చేర్యాల పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో సిద్దిపేట మూవీస్ యూట్యూబ్ ఛానల్ ద్వారా చిత్రీకరిస్తున్న మద్యం మత్తులో యువత చిత్తు అనే లఘు చిత్రాన్ని చిత్ర నిర్మాత ఒరుగంటి బొట్టు శంకర్ సహకారంతో శనివారం చేర్యాల పట్టణంలో షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ చిత్రంలో మైనర్లు వాహనం నడపడం, త్రిబుల్ రైడింగ్,మద్యం సేవించి వాహనం నడపడం, మద్యం, గంజాయి మత్తులో యువత చిత్తయి తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని యువత మంచి సన్మార్గంలో నడవాలని ఉద్దేశ్యంతో ఈ సినిమా చిత్రీకరణ చేస్తున్నట్లు దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ షూటింగ్‌కు సహకరించిన చేర్యాల పోలీస్‌శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిత్రానికి నిర్మాత ఒరుగంటి బొట్టు శంకర్, డైరెక్టర్‌గా లింగంపల్లి నవీన్, నటీ నటులుగా అందె అశోక్, అంబటి అంజయ్యగౌడ్, అంబాల శ్రీనివాస్‌గౌడ్, దర్శనం రాహుల్, ఎండి అక్బర్ బాషా, సుజాత, సింగపాక మనోజ్, తిగుళ్ళ రాకేష్, అందె కిరణ్, కెమెరామెన్‌లుగా కందుకూరి స్వాత్విక్, వల్లూరి విజయ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రమూర్తికి జిల్లా సాహితీ పురస్కారం



ఉపాధ్యాయుడు రామచంద్రమూర్తిని సన్మానిస్తున్న కవులు

**చేర్యాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** చేర్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంగళగిరి రామచంద్రమూర్తి శనివారం జిల్లా కేంద్రంలో పెందోట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార కార్యక్ర మంలో జిల్లా సాహితి పురస్కారం అవార్డు అందుకున్నారు. ఆయన రచనలు రాయడమే కాకుండా తను విధులు నిర్వహిస్తున్న వేచరేణి గ్రామ పాఠశాలలోని విద్యార్థుల చేత సుమారుగా 16 పరిమళాలను వ్యాపింప చేశారు. రామచంద్రమూర్తికి పారితోషికంతో పాటు మేమెంటో ప్రశంశాపత్రాన్ని నిర్వహకులు పెందోట వెంకటేశ్వర్లు అందజేస శాలువాతో ఘనంగా సన్మానించారు. కవులు ప్రభాకర్, విష్ణుమూర్తి, కాంతి కృష్ణ, రామాంజనేయులు, ఐలయ్య, చేర్యాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.

## కురిసిన వర్షాలు... మురిసన అన్నదాతలు

**చిన్నశంకరంపేట,సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** వర్షాలు లేక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఓ వరుణ దేవుడా కరుణించూ అంటూ అన్నధాతలు వేడుకున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పంట పోలాలకు నీరు చేరడంతో అన్నధాతల సంతోషానికి అవదులు లేవు. వర్షానికి చెరువులు, కుంటలు నిండి, పోంగి పోర్లుతున్నాయి. చిన్నశంకరంపేట పట్టణంలోని పెద్ద చెరువు మత్తడి దూకుతుంది. గజగట్లపల్లిలోని దామర చెరువు నిండి అలుగుపారుతుంది. సూరారంలోని వంద సంవత్స రాల చరిత్ర కలిగిన మర్రి చెట్టు నేలకొరిగింది.

### వరల్డ్ ప్రీమియం ఎగ్జిబిషన్

హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో ఈ నెల 8 నుంచి 10వరకు ప్రీమియం జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను జ్యువెలరీ వరల్డ్ సగర్వంగా అందజేయగా ముత్యాలనగరం మునుపెన్నడూ లేనివిధంగా నగల ఈ వెంట్‌ను చూడబోతుంది. ఎగ్జిబిషన్ దేశంలోని ప్రతిమూల నుంచి ఎంపిక చేయబడిన ప్రీమియం ఆభరణాల ఎంపికను అందిస్తుంది.



బిఆర్ఎస్ కండువ కప్పుతున్న దృశ్యం

## స్వంత గూటికి చేరుకున్న సర్పంచ్ శంకర్

**దబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామ సర్పంచ్ పుట్లగారి శంకర్ బిజెపి పార్టీని వీడి మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ స్వంత గూటికి శనివారం చేరడం జరిగింది. గ్రామ సర్పంచ్ తో పాటుగా 10 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవాడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్లగారి శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్శితుడైనందు వలనే బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి, జడ్పిటిసి రవింధర్ రెడ్డి, పోతారెడ్డిపేట ఎంపిటిసి మంద చంద్ర సాగర్, ఉప సర్పంచ్ రవి, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు కుమ్మరి బాగులు, టెలికం బోర్డు సభ్యులు పాతూరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు యాదగిరి, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యుడు కాకి కొండల్, రొట్టె రాజమల్లు పంతులు, బక్కి వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ కేసులు పరిష్కరించాలన్నదే లోక్ అదాలత్ ధ్యేయం

హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని

**హుస్నాబాద్,సెప్టెంబరు9,ప్రభాతవార్త**

ఒకే రోజులో వీలయినన్ని ఎక్కువ కేసులు పరిష్కరించాలనే ఉద్దేశంతో అత్యున్నత న్యాయస్థానం లోక్ అదాలత్‌లను నిర్వహిస్తోందని హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులను కక్షిదారులు సులభతరంగా,వేగంగా పరిష్కరించుకుని వ్యయప్రయాసలు తగ్గించుకునేందుకు ఈ లోక్ అధాలత్ చక్కని అవకాశం అన్నారు.క్షణికావేశంలో తప్పులు చేసి కోర్టుల చుట్టూ తరుగుతూ ఉంటే ఆ ప్రభావం కుటుంబం,పిల్లలపై పడి వారి భవిష్యత్తు గందరగోళంగా మారే పరిస్థితి నెలకొందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపితే నడిపే వారితో పాటు ఎదురుగా వచ్చే వారి కుటు ంబాలు కూడా ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయన్నారు.మధ్యం సేవించి వాహనాలు నడుపు తూ పట్టుబడితే వారి డ్రైవింగ్ లైసెన్స్ సైతం రద్దు చేయడం జరుగుతోందన్నారు. ఇద్దరు కక్షిదారులు రాజీ పడితే కేసుల పరిష్కారం త్వరగా అవుతుందని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జడ్జ్ కృష్ణతేజ,బార్ అసోసియోషన్ ప్రెసిండెటర్ చిత్తారి రవిందర్,ఎజిపి కన్నోజు రామకృష్ణ,ఎపిపిలు రవికిరణ్,నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధం ధర్నాను విజయవంతం చేయండి

ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు బోయిని సదన్ మహారాజ్

**హుస్నాబాద్‌టౌన్,సెప్టెంబరు9,ప్రభాతవార్త**

ఈనెల 11న ధర్మ సమాజ్ పార్టీ నిర్వహించబోయే ధర్మ యుద్ధం ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు బోయిని సదన్‌మహారాజ్ పిలుపునిచ్చారు.శనివారం రోజున పట్టణ కేంద్రంలో పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వతంత్ర్యం వచ్చి 70ఏండ్లు దాటినా సబ్బండ కులాలకు ఇప్పటికి స్వతంత్ర్యం రాలేదని,ప్రత్యేక తెలంగాణ ఏర్పాడ్డాక అయినా ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీల బతుకులు మారతాయనుకుంటే ఈ రా ష్ట్ర ఫలాలు అగ్రకులాల చేతిలో కీలు బొమ్మలయ్యాన్నారు. రాష్ట్రంలో అగ్రకులాల నాయకులు అణగారిన వర్గాల ప్రజలను మాయమాటలు చెప్పి బహుజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు గాలికి వొదిలేస్తున్నారని ఇందుకు నిరసనగా ఈనెల 11న తమ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ఈ ప్రాంతం నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సామాజిక విశ్లేషకులు వడ్డేపల్లి మల్లేశం,వైద్యం సుధాకర్,పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, కొత్తపల్లి సత్యనారాయణ, భూమయ్య, లచ్చురాంనాయక్,కొమురెల్లి,బిక్షు, సతీష్,అంజిబాబు,నవీన్, సురేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సదన్‌మహారాజ్



రంగనాయకస్వామి ఆలయం వద్ద హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా రంగనాయకస్వామి వార్షికోత్సవం

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ రంగనాయకస్వామి ఆలయ 11వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, నవగ్రహ సుబ్రహ్మణ్యేశ్వర పూజ, శివాభిషేకం, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పానుగంటి రాజు మాట్లాడుతూ దాదాపు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన రంగనాయకస్వామి ఆలయం ప్రత్యేకమైనదని, ఇక్కడ పూర్వ కాలంలో పెద్దఎత్తున జాతర జరిగేదని తెలిపారు. ఆలయం ముందు ఉన్న గుండంలో నీరు ఎంతటి కరువు కాలంలో అయినా నిల్వ ఉంటుందని, అట్టి నీటిలో ఎవరైనా చర్మ వ్యాదితో బాధపడే వారు స్నానం ఆచరిస్తే వెంటనే నయమవుతుందని అన్నారు. ఈ పురాతన ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని తెలిపారు. తదనంతరం పలువురు దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బుడిగె మధు, రాములుగౌడ్, కొయ్యాడ శ్రీను, లక్ష్మి, ఉప్పలాచారి, పానుగంటి రాజు, సరిత, పుష్పాంజలి, అనిల్, తిరుపతి, కనకయ్య, ఈదులు, దేవేందర్, బాలయ్య, అయ్యాలం, వార్డు సభ్యులు భవాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిగా ఈటలకు అవకాశం కల్పించాలి



దరఖాస్తు అందజేస్తున్న గజ్వేల్ నియోజకవర్గ బిజెపి నేతలు

**గజ్వేల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**
త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్‌కు అవకాశం కల్పించాలని బిజెపి గజ్వేల్ నియోజకవర్గ నాయకుడు బండారు మహేష్, వివిధ మండలాల అధ్యక్షులు పంజాల అశోక్‌గౌడ్, మన్నె శశిధర్‌రెడ్డి, కోదండం శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, అశోక్, సతీష్, ఆనంద్‌లు కోరారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఈటల రాజేందర్‌కు మద్దతుగా దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాలు అనే పునాది మీద సుమారు 1400 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ ఏర్పడితే, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కేవలం ఒకే కుటుంబం పాలైందన్నారు. గజ్వేల్ గడ్డమీద సిఎం కెసిఆర్‌ను ఓడగొట్టడానికి సరైన ధీటైన మొనగాడు ఈటల రాజేందర్ అని కొనియాడారు.

## మాల మాదిగలు ఐక్యంగా ముందుకు సాగాలి

అంబేద్కర్ సంఘం నాయకులు



సమావేశంలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం నాయకులు

**గజ్వేల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ 3వ వార్డులోని అంబేద్కర్ భవనంలో శనివారం మాల, మాదిగల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం నాయకులు తాడెం పెద్ద యాదగిరి, డాకని బిక్షపతిలు పాల్గొని మాట్లాడుతూ మాల, మాదిగలు ఐక్యంగా ఉండి ముందుకు సాగినప్పుడే ఏదైనా సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. అనంతరం మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పరశురాములు, బిక్షపతి, సల్ల శ్రీనివాస్, రాయపోల్ పరశురాములు, బత్తుల బాబు, గుండ్ర సాయిలు, స్వామి, వెంకటేష్, ఎల్లం, రామచంద్రం, ప్రభు, ఎల్లేశ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నర్సయ్య, ముత్యాలు, నర్సింలు, రామస్వామి, చంద్రయ్య,నర్సింలు, ఉప్పలయ్య, లింగం, నర్సయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**హుస్నాబాద్,సెప్టెంబరు9,ప్రభాతవార్త**

పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజున శ్రీ కాళోజి నారాయణరావు జయంతిని పురస్క రించుకుని తెలంగాణ భాష దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో గొప్ప సాహిత్య సేవ చేసిన మహానుబావుడని,తెలుగు భాషా సాహిత్యానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన స్పూర్తిని ముందు తరాలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం



ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## కార్పోరేషన్ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన వై నరోత్తంను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరోత్తంను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ నరోత్తం హయాంలో ఎస్సీ కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు నరోత్తం తన వంతు కృషి సల్పుతారని ఎమ్మెల్యే ఆకాక్షించారు. కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్, మండల అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జి విజయ్‌కుమార్, సయ్యద్ శాకీర్ హుస్సేన్, ఇజ్రాయిల్ బాబి, బండి మోహన్, రవి కిరణ్, కవేలి కృష్ణ పాల్గొన్నారు.

## నేడు బుసరెడ్డిపల్లిలో కాంగ్రెస్ జండావిష్కరణ

**-హాజరుకానున్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా**

**మునిపల్లి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తారీఖున మండలంలోని బుసరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ సతీష్‌కుమార్ తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే జండావిష్కరణ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జండావిష్కరణ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని అధ్యక్షులు సతీష్ కుమార్ సూచించారు.

## మాయికోడ్‌లో పౌష్టికాహార వారోత్సవాలు



అంగన్‌వాడిలో పౌష్టికాహార వారోత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

**మనూర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని మాయికోడ్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో శనివారం పౌష్టికాహార వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరా క్రాంతి పథకం ఏపిఎం వంశీకృష్ణ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు విధిగా పోషక విలువలు గల ఆహారాన్నే (పప్పు ధాన్యాలు, ఆకు కూరలు, పండ్లు) స్వీకరించాలని, ఫలితంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత సుధాకర్, అంగన్‌వాడి టీచర్లు సంధ్యారాణి, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లేగ దూడలకు జన్మనిచ్చిన ఆవు



రెండు లేగ దూడలకు జన్మనిచ్చిన ఆవు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** కొమురవెల్లిలో వింత ఘటన చోటు చేసుకుంది. ఒకే ఈతలో ఆవు రెండు లేగదూడలకు జన్మనిచ్చిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మల్లికార్జున రియల్ ఎస్టేట్(వంశీ గ్రూప్) అధినేత అలియబాద్ మల్లేశం సుమారు పది యేండ్లుగా డైరీలో గోవు సంరక్షణ గోవుల పోషణ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గోవు సంరక్షణ కేంద్రంలో ఆవు రెండు లేగ దూడలకు జన్మనిచ్చి అందరిని ఆశ్చర్య పరిచింది. లేగ దూడలను చూడడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు.

## గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత



గొర్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

**బెజ్జంకి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** గొల్ల కుర్మలను ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవితలు అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో రెండవ విడత గొర్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు గొర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, పశువైద్యాధికారి, శ్రీకాంత్‌రెడ్డి, పాకాల మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, సంపత్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, బండి రమేష్, ప్రసాద్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** సైబర్, ఆర్థిక నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. శనివారం నాడు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని స్నేహ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీసుల చేత కళాశాల విద్యార్థులకు ఆర్థిక నేరాలపైన అవహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. ఆర్థిక, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఇలాంటి సంఘటనలు ఎదురయినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ విద్యాసంస్థల చైర్మెన్ వలిశెట్టి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వెంకటయ్య, సైబర్ క్రైమ్ ఏఎస్ఐ, ఇతర పోలీసు బృందం, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### బ్లాక్ బెర్రీస్ నుంచి టెంప్ టెక్ విడుదల

మూడు దశాబ్దాల భారతదేశంలో పురుషుల ఫ్యాషన్‌లో అగ్రగామిగా నిలిచిన దిగ్గజ భారతీయ దుస్తుల బ్రాండ్ బ్లాక్‌బెర్రీస్. తమ వేర్ యువర్‌క్లైమెట్ ప్రచారంతో విభిన్న వాతావరణాలను సైతం హాయిగా అనుభవించేలా పురుషులను ప్రోత్సహించడానికి ఆల్ వెదర్ టెక్నాలజీ కలిగి ఉన్న సరికొత్త విప్లవాత్మక టెంప్ టెక్ అపెరల్ లైన్‌ను విడుదల చేసింది.



బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీహరి

## బిటి రోడ్డుకు రూ.1 కోటి 21లక్షలు మంజూరు

**సదాశివపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వికారాబాద్ రోడ్డు నుంచి మండలంలోని కంబాలపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 1 కోటి 21 లక్షల రూపాయలను మంజూరు చేసింది. మంజూరైన నిధులతో బిటి రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ శ్రీహరి శనివారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీహరి మాట్లాడుతూ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకుపోగా 2 కిలో మీటర్ల మేరు బిటి రోడ్డు నిర్మాణానికి 1 కోటి 21లక్షల రూపాయలను మంజూరు చేయించారని ఆనందం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం పనుల పూర్తయిలే ప్రయాణీకుల పాట్లు పరిష్కారం అవుతాయన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు సహకరించి మాజీ ఎమ్మెల్యే, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, పంచాయితీ అధికారులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుభాస్, వార్డు సభ్యులు క్రిష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, నాయకులు మల్లేశం, రాములు, వీరయ్య, యాదయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంధు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే అందుతుంది

**తొగుట. సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బందు దుబ్బాక నియోజకవర్గంలో పూర్తిగా పక్కదారి పడుతుందని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. శనివారం తొగుట మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు బీసీ బందు పథకం అందుతుందన్నారు. అర్హులైన నిరుపేదలకు మాత్రం బీసీ బందు అందడం లేదన్నారు. బీసీ బందు అర్హులైన పేదలకు అందకుంటే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కని అశోక్‌బాబు, చిక్కుడు బాలమల్లు, కో-అపరేటివ్ డైరెక్టర్ ఎన్నం మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొంగరి నర్సింలు, మల్లేశం గౌడ్, నర్సింలు, దామోదర్, అఖిల్,అన్సార్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రెస్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం




ట్రెస్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**జహీరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని డాక్టర్ ఆర్ఎల్ పాఠశాలలో గురుపూజ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజ ఉద్ధరణకు ఉపాధ్యాయుల సేవలు అవసరమన్నారు. మొక్కై వంగనిదే మ్రానై వంగదని, అందుకు చిన్న తరుణంలో క్రమ శిక్షణ అలవడేలా చూసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఘం నాయకులు, నారాయణఖేడ్ కళాశాల ప్రిన్సిపల్ కిషోర్, ఎంఈఐ జయప్రకాశ్‌రెడ్డి, పట్టణ సీఐ బి రాజు, ఎంఈఓ బస్వరాజ్, జిల్లా ట్రెస్మ సంఘం అధ్యక్షులు కే దశరథ్‌రెడ్డి, డాక్టర్ అల్లిముద్దీన్, ప్రయివేటు పాఠశాలల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, అయ్యప్పరెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, క్రిస్టఫర్, ఏసురత్నం, కవితలతో పాటు ఉపాధ్యాయులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన ప్రముఖులకు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## ధనుంజయ్‌గౌడ్‌ను సన్మానించిన లయన్స్‌క్లబ్



జిల్లా ఉత్తమ హెచ్‌ఎంగా ఎన్నికైన ధనుంజయగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో శనివారం నాడు లయన్స్ క్లబ్ అల్లాదుర్గం ఆదర్శక్లబ్ తరఫున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ధనుంజయగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అల్లాదుర్గం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా మండల కాంప్లెక్స్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న ధనుంజయ్‌గౌడ్‌ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డి ఆధ్వర్యంలో నిజామాబాదులో డిస్ట్రిక్ట్ గవర్నర్ అవార్డుకు లయన్స్‌క్లబ్ అల్లాదుర్గం ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ కె.పెద్దన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధన చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల చేమన్ననలు పొందుతున్న ధనంజయగౌడ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికకావడం ఎంతో సంతోషకదాయమని, ఇలాంటి ఉపాధ్యాయుడికి తమ క్లబ్ తరపున సన్మానించినడం తమకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.లయన్స్‌క్లబ్ సభ్యులు కొండమల్లప్ప, సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల ఖాతాల్లో బకాయి జీతాలు

**జహీరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు చెల్లించాల్సిన జీతం బకాయి డబ్బులను శనివారం 50 లక్షల రూపాయలను కార్మికుల ఖాతాల్లో యాజమాన్యం క్రెడిట్ చేసినట్లు కార్మిక సంఘం నాయకులు యంజి రాములు పేర్కొన్నారు. శనివారం ట్రైడెంట్ పరిశ్రమ కార్మిక యూనియన్ నాయకులు కర్మాగాయ యాజమాన్యతో చర్చలు జరిపినట్లు రాములు తెలిపారు. కార్మికులకు బకాయి పడ్డ 58లక్షల వేతనాలను కార్మికుల ఖాతాలో జమచేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే కొత్త వేతన ఒప్పందానికి యాజమాన్యం స్పష్టమైన హామి ఇవ్వడంతో చర్చలు సఫలీకృతమయినట్లు పేర్కొన్నారు. త్వరలోనే పరిశ్రమను రీకాల్ చేస్తామని పరిశ్రమ యజమాన్యం ఖిజర్ యప్తె, రాంనాథ్‌లు స్పష్టమైన హామి మేరకు వచ్చే సీజన్‌లో పరిశ్రమ సవ్యంగా సాగే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు యంజి రాములు యాదవ్, హెచ్‌ఆర్ ప్రసాద్, ఫైనాన్స్ అకౌంటెంట్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



ట్రైడెంట్ కార్మికులకు చెల్లించాల్సిన జీతం బకాయిలను కార్మికుల ఖాతాలో జమచేస్తున్న దృశ్యం



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

## బ్రాహ్మణ సమాజం సంక్షేమానికి సహకరించాలి

**జహీరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** గత శాసన సభ ఎన్నికల సందర్భంగా బ్రాహ్మణుల సంఘం సంక్షేమానికి చేసిన హామీలను అమలు చేయలని బ్రాహ్మణ సంఘం సభ్యులు అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు బ్రాహ్మణ సంఘం బాధ్యులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవ సమాజం అధ్యక్షులు రాజ్‌కుమార్ దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి బాలచందర్ జోషి, మహిళా అధ్యక్షురాలు సరస్వతి కుల్‌కర్ణిలు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలంతో పాటు భవన నిర్మాణానికి 36లక్షల రూపాయలను కేటాయిస్తామని హామి చేసినట్లు గుర్తు చేశారు. మంత్రి హరీష్‌రావు చేసిన హామి మేరకు భవన నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు వినతి చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం బాధ్యులు శ్యామ్‌రావు, రమేష్, చంద్రకళ, భవాని, రాఘవేందర్‌రావు, జగదీష్ కుల్‌కర్ణి, ఆదిత్య కుల్‌కర్ణి తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో బస్తీ దర్శన్‌లో రోడ్డు నిర్మాణం

**కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగష్**



సాయినగర్‌లో బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో శనివారం బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీలో పర్యటించి సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఇటీవల వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ మూలంగా రోడఉ్డ పూర్తిగా దెబ్బతిందని కాలనీ వాసులు పేర్కొన్నట్లు, సమస్య పరిష్కారానికి వారం రోజుల్లో సిసి రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు వివరించి నట్లు కార్పోరేటర్ పుష్పనగేష్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో సమస్యలు లేకుండా అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అప్పల భాస్కర్, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, రాజు, నారాయణ, ప్రీతి గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి జయంతి ఉత్సవాలు



నృత్య ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** గుమ్మడిదల మండల కేంద్రంలోని ఏఎస్ విద్యా విహార్ పాఠశాలలో శనివారం రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులతో ఉపాధ్యాయులు మమేకమై నృత్య ప్రదర్శనలు చేశారు. విద్యార్థుల పట్ల పలు నృత్య ప్రదర్శనలు కృష్ణుని వేషధారణ తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల తల్లి దండ్రులను ఆకర్షించాయి. విద్యార్థులు నిజమైన కృష్ణుని వేషధారణలతో చేపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు కథలను, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో కోరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక యుగంలో సెల్ఫోన్, టీవీలతోనే కాకుండా చదువుతోపాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక భక్తి కార్యక్రమాలను పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలతో ఆధునిక యుగంలో తెలియడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ మీనా, ఉపాధ్యాయులు సాధన, మౌనిక, ఖాన్, మహేందర్,రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీకి ఘనంగా నివాళులు



కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి,తెలంగాణ భాషా దినోత్సవ వేడుకులను శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ అభివృద్ధిశాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి మురళి, దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ సింగోజు మురళీకృష్ణ, వాల్మీకి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయ రాములు,నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులుగా దరిపల్లి శ్రీను ఎన్నిక

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** హైదారాబాద్‌లోని కర్మాంఘాట్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీ సభ్యుల సమావేశంలో జిల్లా కుమ్మర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రెండో సారి సిద్దిపేట పట్టణానికి చెందిన దరిపల్లి శ్రీను ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా రేణిగుంట సత్యం, అసోసియేట్ అధ్యక్షులుగా తరిగోపుల రామచంద్రం, ఉపాధ్యక్షులుగా వర్కోల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నాగపూరి రమేష్, సహాయ కార్యదర్శులుగా శేతిరాశి రాజు, కోశాధికారిగా నాంపల్లి వెంకటేష్, ప్రచార కార్యదర్శులుగా తిమ్మాపూర్ నారాయణ, సలహాదారులుగా దరిపల్లి చంద్రంలను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, కార్యదర్శి నాగపురి నాగేష్, సహాయ కార్యదర్శి జిల్లాల శంకర్, ఎగిరిశెట్టి వీరయ్య, నిమ్మలూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్

**చేర్యాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** చేర్యాల మున్సిపాలిటిలోని 12వ వార్డులో శనిగారి అంజమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించడంతో విషయం తెలుసుకున్న 12వ వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్‌గౌడ్ ఐదు వేల రూపాయలు.50 కిలోల బియ్యం ఆర్థిక సహాయంగా అందించారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న కౌన్సిలర్ సతీష్



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేస్తున్న సర్పంచ్

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాపన్నపేట, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** కింద పడి మృతి చెందిన మండలంలోని కొడపాక గ్రామ పంచాయితీ పారిశుద్య కార్మికుడు బేగరి ఉషయ్య కుటుంబానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారం అందచేశారు. పారిశుద్య కార్మికుడు శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తక్షణ సహాయం ఇంద 10వేల రూపాయలను తన వంతుగా అందించాలని గ్రామ సర్పంచ్ సంగప్ప ద్వార మృతుడి భార్య సుజాతకు అందచేయించారు. గ్రామ పంచాయితీ ద్వార మృతుడి కుఉటంబానికి మరో 10వేల రూపాయలను అందచేశారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన గుండారం రవి జీవనోపాధి కోసం జిల్లాలోని గుమ్మడిదలకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తుండగా శుక్రవారం పొలం గట్టుపై నుంచి జారి పడి మృతి చెందగా రవి కుటుంబానికి సర్పంచ్ ద్వార ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.

## మస్తాన్ సాబ్‌కు రూ.2 లక్షల ఎల్‌ఓసి అందజేత

**మనూర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన మస్తాన్ సాబ్ అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి పతకంలో 2 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. శనివారం బాధితుడు మస్తాన్‌సాబ్‌కు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు హంగీర్గ శంకర్ 2 లక్షల ఎల్‌ఓసిని బాధితుడికి అందచేశారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం ఆంజనేయస్వామికి జలాబిషేకం



ఆంజనేయస్వామికి జలాభిషేకం చేసేందుకు బిందెల్లో నీటిని తీసుకుపోతున్న భక్తులు

**కంగ్టి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వానా కాలం ఆరంభం అయి నెలలు గడుస్తున్నా రైతులు సాగు చేసుకుంటున్న పంటల దిగుబడికి అవసరమైన స్థాయిలో వర్షాలు కురియకపోవంతో శనివారం గ్రామస్థులు ఆంజనేయస్వామికి జలాభిషేకం చేశారు. గ్రామంలోని శ్రీరామ బంటు హనుమంతుడి ఆలయంలో పవన పుత్రుడి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి జలాభిషేకం చేశారు. గ్రామంలోని వ్యవసాయ బావుల నుంచి బిందెలలో నీరు నింపుకుని భాజా భజంత్రీల మధ్య ఆలయ వరకు చేరుకుని స్వామి వారికి జలాభిషేకం చేశారు.ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ పురోహితులు అక్షయ్ మహారాజ్, గ్రామ స్థులు విఠల్‌రెడ్డి, మదిరాజ్ క్రిష్ణ, నందు సేట్, విశ్వనాథ్, గ్రామ యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం




మృతుని కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన నరేందర్‌రెడ్డి

**గుమ్మడిదల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** అన్నా అనగానే ఆపద్భాందవుడులా నేనున్నానంటూ జనాల్లో ఒకడై జన హృదయాలలో స్థానం సంపాదించుకున్న గమ్మడిదలకు చెందిన బీఆర్ఎస్ జిల్లా యువనేత, మాజీ ఉపసర్పంచ్ మూడు చింతల నరేందర్‌రెడ్డి తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తన సేవా కార్యక్రమాల భాగంగా గుమ్మడిదల గ్రామంలో ఇటీవల మృతి చెందిన తుడుం యాదమ్మ అలాగే భోగం భాగ్యలక్ష్మి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు తన చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేసి కుటుంబాలను ఓదార్చారు. ఆయనతో పాటు వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు దాసరి ఆంజనేయులు యాదవ్, ఆరోల్ల దత్తాత్రేయ, పడమటి రవీందర్‌రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మ సంతోష్‌రెడ్డి, నవీన్, దినేష్, తుడుం రాజు, శ్రీకాంత్‌గౌడ్, రమేష్, నరేష్, వినేష్, జాంగిర్,కుమార్, చిన్న, గణేష్, మంగళి గణేష్, బాలేష్, హరీష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ రోజుకు చేరుకున్న రెవెన్యూ దీక్షలు

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** అల్లాదుర్గంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 15వ రోజు కు చేరుకున్నాయి. ఇందులో బాగంగా సివిల్‌కోర్టు, బీసీ గురుకుల పాఠశాల, ఎస్‌టీఓ కార్యాలయాలు ప్రారంభించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.వివిధ గ్రామాల ప్రజలు నరేష్,రవి, బేతయ్య, జగన్, గణపతి, దుర్గయ్య, ముసరికముల్ల, లక్ష్మణ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నీలం మధు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న ఎన్ఎంఆర్ యువసేన

**గుమ్మడిదల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** గుమ్మడిదల మండల కేంద్రములో జిన్న కృష్ణ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం గురించి గుమ్మడిదల ఎంఎన్ఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న చిట్కుల్ సర్పంచ్ నీలం మధు వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతుని కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా స్థానిక సభ్యుల ద్వారా వారికి 5 వేల రూపాయల ఆర్థిక సాహాయం అందజేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దేవుని చెరు వు నర్సింలు, జిన్న నాగయ్య, శ్రీశైలం, ధనుంజయ్, కనకేశ, విఠల్, రమేష, శ్రీకాంత్‌గౌడ్, తేలు నర్సింలు, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

### నోడ్విన్ గేమింగ్ నుంచి డ్రీమ్‌హక్ ఇండియా 4వ ఎడిషన్

హైదరాబాద్-భారతదేశానికి ఇష్టమైన డిజిటల్ ఫెస్టివల్ డ్రీ మ్హాక్ దాని నాల్గవ ఎడిషన్ కోసం నిజాం నగరమైన హైదరాబాద్ విజయవంతంగా తిరిగి వస్తోంది. పరిశ్రమ ప్రముఖ గేమింగ్ మరియు ఈస్పోర్ట్స్ మీడియా కంపెనీనోడ్విన్ గేమింగ్ గ్లోబల్ ఈస్పోర్ట్స్ గోలియత్ ఈఎస్ఎల్ ఫ్లాట్ గ్రూపోతో కలిసి డ్రీమ్హాక్ ఇండియా యొక్క నాల్గవ ఎడిషన్ ఆవిష్కరించింది.